**కథ**

తనువంతా కప్పుకున్న 'రాత్రి' దుప్పటిని విసిరేసిన ధాత్రి బుగ్గలమీద వేకువ వేడిముద్దులు పెడుతూ ఉదయాన్నే సూరీడు...

ప్రపంచాన్ని చీకట్లోంచి వేకువలోనికి లాక్కొని వచ్చేసి కిటికీలోంచి ఓరకంట తొంగి చూస్తోన్నప్పుడు...

# అమ్మ ఒడి

రింగు రింగుమన్న అలారం దబ న వీపుమీద చరుస్తోన్నట్టు మోతందుకొంటుంది.

రాత్రంతా ఒంటిని వాటేసుకు పడుకున్న బద్ధకం. పొయ్యిమీద పెట్టిన రాత్రి ల్లా విరిగి పోతూ ఒళ్ళు విరుచుకొంటుంది.

గడియారం ముళ్ళు వేటకుక్క ల్లా వెంబడి స్తూంటే బ్రతుకు పరుగందుకొంటుం ది.

నిన్నెప్పుడో ఖాళీ అయిపోయి టూత్‌పేస్ట్ మతిమరుపుని వెక్కిరిస్తోన్న కొంటెగా నవ్వుతూంటే కసిగా ద గొంతు మరోసారి నొక్కి నోటిని పు లిస్తాను.

కాఫీ, స్నానం, ఇల్లూడవడం లాంటి రొటీన్ కార్యక్రమా వార్మింగ్ అప్ ఉత్సాహాన్నిస్తూండగా, నైటీ చీరలోకి మారేసరికి కిచెన్‌లో ఈలేసి కుక్కర్ పిలుస్తుంది.

మధ్యాహ్న భోజనాన్ని ఉదం గాన్నే లంచ్ బాక్సుల్లోకి పంచుతూన్నప్పుడు 'ఏమోయ్.. త్వరగా రెడీ అవ్వు.. ఏంటి లేట '' అంటూ కాళ్ళని బూట్లలోకి కుక్కి లేసు కడుతోన్న కిషోర్ గొంతు వార్నింగ్ బెల్‌లా మో తూ తొంద రపెడుతుంది.

పెదవి విరుపుల మధ్యన చకచక కదిలే హడా వుడి. హర్డిల్స్ అన్నీ దాటుకొంటూ బెడ్‌రూంలో దూరేసరికి..

ఈ ప్రపంచంతో తనకేం సంబం ం లేదన్నట్టు హాయిగా ప్రశాంతంగా ఆదమరిచి దురపోతున్న బుజ్జిగాడిని చూసి బంగారం లాం వాడి నిద్దర పాడుచేయాల్సి వచ్చేసరికి గుండె కలుక్కుమం టుంది.

'ఫ్చ్' తప్పదు. మనసుని రా ు చేసుకుని వాడిని తట్టిలేపి తయారుచేసి వ గ్గురం కల్పి బండి ఎక్కాక- టాటా చెప్పే ణం కప్పను చూస్తూ ''హమ్మయ్య'' అనుకొం ను.

ప్రతిరోజూ మేం బయలుదేరే ఒకచోటు నుండే. కానీ ప్రయాణం మాత్ర మూడుదా రుల్లో..

కిషోర్ ఆఫీసుకి కిషోరూ, ఆఫీసుకు నేనూ.. బేబీ కేర్ సెంటర్‌కి బుజ్జిగా ూ.

★ ★ ★

మా ముగ్గురితోపాటు ఆలో నల్ని కూడా మోసుకొంటూ, గాలిని చీల్చుకొంటూ దూసుకు పోతున్న ఒడి..

'అమ్మ ఒడి' తాటికాయంత అక్షరాలతో మిల మిలా మెరిసిపోతోన్న బోర్డుని చూసి బ్రేక్ వేసు కొంటుంది.

చిరునవ్వులు చిందించుకొంటూ నడిచొచ్చే ఆయా- కిర్రుమన్న గేటు తలుపు తెరచి- నాచేతు ల్లోంచి నిదురపోతోన్న బుజ్జిగాడిని అందుకొం టుంది.

ఆయా ముఖంలో ఆప్యాయతని వెదికి చూసు కున్నాక- తిరిగి ఏదో ఒక అసంతృప్తితోనే బండె క్కుతాను.

ఇది నాకు రోజూ మామూలే.

'అమ్మ ఒడి' అంటూ బేబీకేర్ సెంటర్‌కి హార్ట్ టచింగ్ నేమ్ పెట్టిన నిర్వాహకుల టేస్ట్ నాకు భలే నచ్చింది.

అవును మరి- భార్యా, భర్తా ఇద్దరూ ఉద్యోగ స్తులయ్యి ఇంటి దగ్గర పిల్లల ఆలనా, పాలనా చూసుకొనేందుకు ఎవరూ లేనప్పుడు వాళ్ళ సంర క్షణ చూసే 'బేబీ కేర్ సెంటర్లే' పెద్దదిక్కు.

బుజ్జిగాడు పుట్టాక ''నేను ఉద్యోగం మానేస్తా నండీ'' అన్నాను కిషోర్‌తో.

దానికి ఆయన నవ్వుతూ ''అదేంటోయ్. అవ తల స్త్రీలంతా పురుషులతోపాటు సమానంగా అన్నిరంగాల్లోనూ రాణించాలంటూ ఉద్యమాలు చేస్తూంటే నువ్వేమో ఉన్న ఉద్యోగం మానేసి వంటింటికి పరిమితమైపోతానంటావ్'' అన్నాడు.

అతడు నన్ను పెళ్ళిచేసుకొన్నది నా ఉద్యో గాన్ని చూసే అని నాక్కూడా తెలుసు.

''చూడు నీరజా.. ప్రస్తుత సమాజంలో మనం హాయిగా బ్రతుకుతూ, పిల్లలకి అవసరమైన చదువు, సౌకర్యాలూ కల్పించాలంటే ఒక్కడి సంపాదనతోటే అది సాధ్యంకాదు.

అంతకంతకీ పెరిగిపోతున్న ధరలూ, గ్యాస్, కరెంట్ బిల్లులతోపాటు పిల్లలకి కాన్వెంట్ ఎడ్యుకే షన్ కల్పించాలన్నా వేలాది రూపాయిలు కావాలి. అందుకోసమైనా మనిద్దరం ఉద్యోగం చేస్తూ, ఈ అసౌకర్యాన్ని భరించాలి మరి'' అన్న కిశోర్ ఆర్గ్యు మెంట్‌తో ఏకీభవించక తప్పలేదు నాకు.

ఇద్దరూ ఉద్యోగాలు చెయ్యడానికిగానీ, స్త్రీలు కూడా పురుషులతో సమానంగా అన్ని రంగాలలో రాణించాలన్న భావనకిగానీ నేను వ్యతిరేకిని కాను. ఎటొచ్చీ, బుజ్జిగాడికి అత్యంత అవసరమైన సమ యంలో తల్లిప్రేమని పంచి ఇవ్వలేకపోతున్నాను అన్నదే నా బాధకి ప్రధాన కారణం.

★ ★ ★

ఆలోచనల్లోంచి తేరుకొనేసరికి 'బండి' నా ఆఫీసుదగ్గర కీచుమంటూ ఆగింది.

''ఈరోజు ఓ.డి మీద నేను కేంప్ వెళ్తున్నాను. సాయంత్రం బుజ్జిగాడిని కలెక్ట్ చేసు కొని, నువ్వు ఆటోలో ఇంటికి వెళ్ళిపో'' అని చెప్పి కిషోర్ వెళ్ళిపో యాడు.

చేతివాచీ వంక ఒకసారి చూసుకొని 'హమ్మయ్య' అనుకొన్నాను. ఇంకా ఐదు నిముషాలు ముందే వచ్చేసాను. లేకుంటే లేట్ రిజిష్టర్‌లో సంతకం, ఆ తర్వాత బాసు తీసుకునే క్లాసూ, ఇవ్వన్నీ తృటిలో తప్పిపోయినందుకు సంతోషిస్తూ.

రిజిష్టర్‌లో సంతకం పెట్టి నా సీట్‌లోకి వెళ్ళిపో యాను.

★ ★ ★

సుమారు పన్నెండు గంటల ప్రాంతంలో-

''నీరజా.. నీకు ఫోన్'' అంటూ సుందరి పిలి చింది. ఫోన్‌కాల్ బేబీ సెంటర్ నుండి. బుజ్జిగాడికి జ్వరమొచ్చిందట. వచ్చి చూసుకోండి'' అని.

నా మనసంతా మరోసారి పాడైపోయింది. అసలే ఉన్న సి.ఎల్స్ అన్నీ వాడేసుకున్నాను. ఇప్పుడు పర్మిషన్ అడగాలి.

బీపీ, షుగరు, మూలవ్యాధి అన్నీ కలగలిసి మూర్తీభవించినట్టుండే బాసు రూంలోకి వెళ్ళడం కంటే- పులి బోనులోకి వెళ్ళడమే ఈజీ అనిపి స్తుంది నాకు.

అప్పటికీ తిక్కరేగిన బాసు బాధితులంతా-

''వాడు సార్ కాదు.. డైనోసార్'' అంటూం టారు కసిగా.

ఏది ఏమైనా ఇప్పుడు అవసరం నాది కనుక, పరిణామం ఏదైనా భరించక తప్పదు. మనసులో దేముడిని స్మరించుకొంటూ ఎలాగైతేనేం పర్మిషన్ అడిగాను.

''ఇప్పటికి నెలలో ఇది పదోసారి. ఇలాగైతే ఎలాగమ్మా నేను ఆఫీసు నడిపేది. మీలాంటో ళ్ళంతా అస్సలెందుకమ్మా ఉద్యోగాల కొస్తారు

మా ప్రాణాలు తోడెయ్యడాని అసలే ఫైల్డ్‌సెంటి మెంటు. ఏమీ అనేందుకు లే . వెళ్ళు.. వెళ్ళు'' అంటూ కరివేసినంత పనిచే కసురుకొంటూనే పర్మిషన్ ఇచ్చాడు.

ఉలికివస్తోన్న కన్నీళ్ళని అ కొంటూ హడావు డిగా బయటికి వచ్చేస్తుంటే మస్తా పరాంకుశం మాటలు వినబడ్డాయ్.

''శుభ్రంగా ఆడదాన్నై పుట్టాల్సిందిరా గోవిందం. ఎప్పుడంటే అప్పు ఎంచక్కా పర్మి షన్ అడిగి చెక్కేసి ఉండేవాణ్ణి. అయినా మన బాస్ గాడు లేడూ- మనం పర్మిష అడిగితే, మూడో ప్రపంచ యుద్ధం వచ్చినంత సీ క్రియేట్ చేస్తాడు. అదే లేడీస్ అయితే ముసి వ సి నవ్వులు నవ్వు కొంటూ మురిసిపోయి 'సరే' అనేస్తాడు'' అంటు న్నాడతను.

''అందుకే మరి ఫేస్ వేల్యూ ఉండాలి. అయినా బ్రహ్మకైనా తప్పదు రిమ్మతెగులు అని ఊరికే అన్నారా'' పళ్ళికిలి స్తూ అంటున్నాడు గోవిందం.

అవేవీ నాకు వినబడనట్టే డావుడిగా అక్కడ నుండి తప్పించుకొని రోడ మీదికొచ్చి ఆటో ఎక్కాను.

టెన్షన్ వల్లనో ఏమో తలం ఒకటే నొప్పి, అవ తల బుజ్జిగాడికెలాగుందో అ ఆతృత ఒకవైపూ.

'బేబీ కేర్' సెంటర్ చేరుక ని, గేటు తలుపుని తోసుకుంటూ లోనికి వెళ కూండగా లోపలి నుండి ఎవరో ఒక ఆయా మాటలు వినిపిస్తు న్నాయ్. ఆమె ఎవరో ఒక ల్లాడి మీద మరో ఆయాకి కంప్లయింట్ చేస్తున్న ట్టుంది.

''అబ్బ.. ఈ గుంట ఎద అల్లరితో సచ్చిపో తున్నాం తల్లీ. అల్లంతా క సి ఇక్కడ పడేసి పోతారు. ఈల్లని కాసుకో క పేనాలు పోతు న్నాయ్'' అని.

దానికి సమాధానంగా రిగి మరో ఆయా అంటోంది.

''ఆ.. ఏదో మన బతుక లు గడవక ఇక్కడ సేరాంగానీ ఈల్లనంతా ఎంత ని కాస్తాం. అందు కనే నేను పాలల్లో నిద్రమా కలిపి తాగించేత్తా. ఈల్లు గోల మాని హాయిగా సాయంత్రం దాకా తొంగుంటారు'' అని.

నా గుండెలో ఒక్కసా వేయి శతఘ్నులు పేల్చినట్టు అయ్యింది. ఇలా టిచోట బుజ్జిగాడి నొదిలేసినందుకు నాకు చెప లేనంత బాధ కలి గింది ఒక్కసారిగా.

'అమ్మ ఒడి' అని పేరై పెట్టగలరుగానీ, ఎవ్వరు మాత్రం నిజంగా అ మ్మ ఒడిలో హాయిని అందించగలరని? అమ్మ మని చూపించగల గడం నిజంగా అమ్మకే తప్ప మరెవ్వరికీ ఎప్పటికీ చేతకాదు.



బుజ్జిగాడిని తీసుకొని హాస్పిటల్‌కి తీసుకె ళ్ళాను. అక్కడినుండి ఇంటికి తీసుకెళ్ళి అవసర మైన మందులు వేస్తూ రాత్రంతా మాటిమాటికీ టెంపరేచర్ చూస్తూనే ఉన్నాను.

నిద్దట్లో ఉండుండి ఉలికిపడుతూ వాడు పలవ రిస్తున్నాడు.

''అమ్మా.. నువ్వు ఆఫీసుకెళ్ళొద్దు'' అంటూ. నా గుండెలో మరోసారి కలుక్కుమంది. కళ్ళంట వెచ్చటి నీటిబొట్లు రాలి పడుతూండగా వాడిని గుండెలకి అదుముకొంటూ-

''లేదురా కన్నా నిన్నొదిలిపెట్టి నేనింక ఆ ఆఫీ సుకెళ్ళను'' అంటూండగానే కిషోర్ రావడం గమ నించాను.

కిషోర్‌ను చూసేసరికి నాకు దుఃఖం కట్టలు తెంచుకు ప్రవహించింది.

''ఏమండీ.. రేపట్నుండీ నేను ఆఫీసుకెళ్ళడం లేదు. కనీసం బుజ్జిగాడికి ఐదారేళ్ళు వచ్చేంతవర కైనా'' అన్నాను ఆవేదనతో.

''ఏంటి నీరజా.. ఇప్పుడేమయ్యిందని పిల్లల న్నాక జ్వరం రాకుండా వుంటుందా? రెండు మూడు రోజులు లీవ్‌పెట్టి చూసుకుంటే, అదే తగ్గి పోతుంది. ఏళ్ళు తరబడి లీవ్ పెడితే లాస్ ఆఫ్ పే మీద బోలెడంత నష్టం. నువ్వు అనవసరంగా టెన్స్ కావద్దు'' అంటూ ఇంకా ఏదో చెప్పబోతున్నాడు కిషోర్.

''నో. నా నిర్ణయం మారదు. నేను ఇకముందు ఎట్టిపరిస్థితుల్లోనూ వీడిని బేబీ కేర్ సెంటర్‌కి పంపించను'' అన్నాను ఆవేశంతో.

''ఏమయ్యింది నీరజా.. నువ్వెందుకిలా మాట్లాడుతున్నావ్ ఇవాళ'' అంటూ అయోమ యంగా అడిగాడు కిశోర్.

''కొన్ని ప్రేమలకి ప్రత్యామ్నాయమూ ఉండదు. మరికొన్ని అనుభూతులకి రీజనింగూ ఉండదు. ఇంతకుమించి దయుంచి నన్నేమీ అడగ వద్దు'' అన్నాను. మరోసారి ఆవేశంగా అంటూ బుజ్జిగాడిని దగ్గరగా తీసుకొని వాడి నుదిటిమీద ఆప్యాయంగా చుంబించాను.

తనకేమీ అర్థంకాలేదన్నట్టు అయోమయంగా చూస్తూనే ''ఓకే.. నీ ఇష్టం'' అన్నాడు కిషోర్.

**జి.వి.ఎస్.నాగేశ్వరరావు**